# విద్యార్థులకు వివాద పరిష్కరణ కేంద్రం

**బెంగళూరు (మల్లేశ్వరం) :** విద్యార్థులు ఎదుర్కొనే వివాదాలు పరిష్కరించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని సీఎం ఆర్ వర్సిటీ ప్రారంభించింది. లోక్ అదాలత్, రాజీ సంధాన కేంద్రాలు, న్యాయ సేవల అకాడెమి సహకారంతో ప్రత్యామ్నాయ వివాదాలను పరిష్కరించేందుకు సీఎంఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ సెంటర్ ఫర్ ఆల్టర్‌నేట్ డిస్‌ప్యూట్ రెసొల్యూషన్‌ను ఏర్పాటు చేశారు. దేశంలోని ఆయా న్యాయస్థానాల్లో నాలుగు కోట్ల కేసులు పరిష్కరణకు నోచుకోకుండా ఉన్న నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే కేసుల పరిష్కరణకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఏడీఆర్ కేంద్రాన్ని ప్రారంభించిన ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి జస్టిస్ శంకర్ గణపతి పండిత్ తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూదిహాళ్ ఆర్.జి. , సీనియరు న్యాయవాది సుశీలా సారథి తదితరులు పాల్గొన్నారు.